ప్రజాపాలన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ముదిగొండ, మార్చి 5: ప్రజాపాలన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఫిర్యాదు వస్తే విచారణ జరిపి సత్వరమే పరిష్కరిస్తారని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మాట్లాడుతున్న మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత

మధిర, మార్చి 5: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జ్యోతిబాపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులు బాలికా విద్య కోసం, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఉమెన్స్ డే

వస్తువులు వితరణ చేస్తున్న అధికారులు

ఖమ్మం వ్యవసాయం, మార్చి 5 : ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఖమ్మంలో ఘనంగా జరిగాయి. సామాజిక సేవలో భాగంగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నగరంలో వాకథాన్ నిర్వహించారు. అనంతరం బాలల సదనం పిల్లలకు కూలర్లు, మిక్సర్లు అందజేశారు. బ్యాంకు రీజనల్ జనరల్ మేనేజర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ మహిళలకు నారీ శక్తి రుణాలను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రీజనల్ హెడ్ ప్రకాశ్‌బాబు, డిప్యూటీ రీజనల్ హెడ్ సుందర కృష్ణ, చీఫ్ మేనేజర్ రాజ ప్రసాద్, ప్రియదర్శిని మేనేజర్ శ్రీవిద్య, బాలల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

సత్యసాయి రైతు సేవా కేంద్రం ప్రారంభం

కూసుమంచి, మార్చి 5: మండలంలోని జక్కేపల్లిలో దాతలు విరాళాలు అందజేసిన రూ.20లక్షలతో పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన సత్యసాయి రైతు సేవా కేంద్రాన్ని, బాబా మందిరాన్ని ట్రస్ట్ బాధ్యులు రత్నాకర్‌రావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సత్యసాయి బాధ్యులు, మహిళా భక్తులు, శివమాలధారణ భక్తులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

కూసుమంచి, మార్చి 5: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఎంపీపీ శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఈవో రామచందర్‌రావు, వైస్ ఎంపీపీ పద్మారెడ్డి, ఎంపీటీసీలు ఉపేందర్‌రావు, రాంరెడ్డి, మంగ్యానాయక్, అంజయ్య, ఏఈలు గ్రేసీ సుజన్, వెంకన్న, సూపరింటెండెంట్ పద్మావతి పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వో అరెస్టు

సత్తుపల్లి, మార్చి 5: ఖమ్మం జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాంను లైంగిక వేధింపుల కేసులో సోమవారం రాత్రి ఏపీ పోలీసులు విస్సన్నపేటలో అదుపులోకి తీసుకున్నారు. సత్తుపల్లిలో సీతారాం డిప్యూటీ డీఎంహెచ్‌వో విధులు నిర్వహిస్తూ ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో జనరల్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని పలువురు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై విస్సన్నపేట పోలీసులు సీతారాంను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

వైరాటౌన్, మార్చి 5: మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో సెల్‌టవర్‌ను ఇళ్ల మధ్య కాకుండా దూరంగా నిర్మించుకోవాలని మున్సిపాల్ కమిషనర్ సీహెచ్.వేణు అన్నారు. సెల్‌టవర్ నిర్మాణం ఆపాలని వార్డు ప్రజలు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించారు. తక్షణం స్పందించిన ఆయన సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా అక్కడ నిర్మాణాలు చేపట్టవద్దని స్పష్టం చేశారు. దీంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు నిలిపివేస్తామని కమిషనర్‌కు తెలిపారు.

విద్యతోనే మంచి భవిష్యత్

గుర్వాయిగూడెంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి (నేలకొండపల్లి), మార్చి 5: విద్యతోనే మంచి భవిష్యత్ ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌తో కలిసి మండలంలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.12 కోట్లతో చేపట్టిన డిగ్రీ కళాశాల అదనపు గదులు, ముజ్జుగూడెంలో రూ.16 లక్షలతో పశువుల ఆసుపత్రి, తిరుమలాపురంలో రూ.20 లక్షల వ్యవయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ. 50లక్షలతో నేలకొండపల్లిలో నిర్మించనున్న గ్రంథాలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు వసతి, భోజన సదుపాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని చిత్తశుద్ధితో ఉందని, ఎన్ని అవాంతరాలు వచ్చినా వాటిని అమలు చేస్తామన్నారు. నా శక్తి వంచన లేకుండా పాలేరును అన్నీ రంగాల్లో ముందుకు తీసుకొని పోతామన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జేడీఏ వేణుమనోహర్, డీపీవో హరికిషన్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరాం, ఏసీపీ తిరుపతి రెడ్డి, విద్యుత్ ఎస్ఈ సురేందర్, ఈఈలు శ్యాంప్రసాద్, చంద్రమౌళి, ఈఈ పుష్పలత, నాగశేషు, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గృహజ్యోతిని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

మండలంలోని గురవ్వాయిగూడెంలో గృహజ్యోతి పథకాన్ని మంగళవారం మంత్రి పొంగులేటి ప్రారంభించి మాట్లాడారు. ప్రజాపాలనలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ అధికారులు వినియోగదారులకు పూర్తిగా అర్థమయ్యేలా చెప్పాలని టాన్స్‌కో ఎస్ఈ సురేందర్‌కు సూచించారు. మంత్రి పొంగులేటి రెండు ఇండ్లకు జీరో బిల్లును స్కాన్ చేసి తీశారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వైద్యులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి– మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, మార్చి 5: వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తెల్దారుపల్లిలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్యులు చూడాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. పేదవాడికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ నెల11న భద్రాచలంలో శ్రీరాముల సన్నిధిలో 5వ గ్యారంటీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఎస్టీపీవో నీలోహన, ఎంపీపీ బెల్లం ఉమ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు మండలంలో సంద్ర పర్యటన

పెనుబల్లి, మార్చి 5: మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం ఉదయం తాళ్లపెంట, లంకాసాగర్, రామచంద్రాపురం గ్రామాల్లో పర్యటించి పలువురిని పరామర్శించి, నాయకులతో మాట్లాడతారు. ఆయా గ్రామాల కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కమిటీ కోరింది.

వాహనాల తనిఖీ

ఎర్రుపాలెం, మార్చి 5: ఎర్రుపాలెం చెక్ పోస్టు వద ఎస్సై వెంకటేశ్ మంగళవారం రాత్రి వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై వాహనదారులకు సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ ఉపేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయం పాలకమండలి ప్రమాణస్వీకారం

కల్లూరు, మార్చి 5: మండలంలోని పుల్లయ్యబంజరులో గల శివాలయం చైర్మన్ మాడిశెట్టి వెంకటేశ్‌తోపాటు మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఖమ్మం దేవాదాయశాఖ డివిజనల్ అధికారిణి రెంటాల సమత మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రముఖులు పసుమర్తి చందర్‌రావు, సిద్ధంశెట్టి ఏడుకొండలు, కట్టబోయిన నర్సింహారావు, ఆలయ అర్చకుడు సురేశ్, భక్తులు పాల్గొన్నారు.

గుట్ట సత్తెమ్మ ఆలయంలో అన్నదానం

సత్తుపల్లి రూరల్, మార్చి 5: మండలంలోని రేజర్ల గ్రామంలోని గుట్ట సత్తెమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్లు చివరిరోజు మంగళవారం ఆలయకమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్‌రెడ్డి, దేశిరెడ్డి దామోదరరెడ్డి, ఆలయకమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

సత్తుపల్లి, మార్చి 5: కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహించి మణుగూరు మైన్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న రమణారెడ్డిని సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అజాముద్దీన్, తోటి సిబ్బంది సత్కరించారు. రమణారెడ్డి స్థానంలో సీనియర్ సెక్యూరిటీ అధికారిగా శంకర్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో జమేదార్ శ్రీనివాసరావు, మల్లేశ్, రాందాస్, సీనియర్ సెక్యూరిటీ రవీందర్‌రెడ్డి, జోసెఫ్, కనకయ్య, కుమార్, సురేశ్, రాంబాబు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్లు కొక్కెరగడ్డ నగేశ్, పాలకుర్తి సుందర్‌రావు, గుర్రం రామకృష్ణ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్టాంజనేయస్వామి ఆలయంలో తుమ్మల సతీమణి పూజలు

సత్తుపల్లి, మార్చి 5: పట్టణ శివారులోని శ్రీమెట్టాంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. హనుమాన్ చాలీసా, నాగపూజ, ఆకుపూజ తదితర పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానానికి ఆమె వితరణ చేయడంతో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంకమరాజు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, దేశిరెడ్డి కేశవరెడ్డి, కాజా శ్రీనివాసరావు, రంగపురి వెంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్‌గా ఎంపిక

ఖమ్మం రూరల్, మార్చి 5: మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎడ్జిటా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హైదరబాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వర్చువల్ ఎంపికలో 17మంది విద్యార్థినులు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్‌గా ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ కే నవీన్‌బాబు తెలిపారు. 122 మంది విద్యార్థినులు పాల్గొనగా 17మంది ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.18వేలు వేతనం ఇస్తారన్నారు. అనంతరం విద్యార్థులను అయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, ప్రిన్సిపల్ బీ గోపాల్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలి
మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, మార్చి 5 : ఖమ్మం నగరంలో ఈ నెల 7వ తేదీన జరిగే ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందన సభలో ఏడు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. సమావేశానికి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ నామా నాగేశ్వరరావుతోపాటు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

రఘునాథపాలెం, మార్చి 5: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రఘునాథపాలెంలో రూ.12.50లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు గ్రామస్తులు మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ తాతా రఘురాం, బోయిన వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, గుడిపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఒంటిపూట సెలవులు ప్రకటించాలి

ఖమ్మం వ్యవసాయం, మార్చి 5: ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాలకు ఒంటిపూట సెలవులు ప్రకటించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (బీఆర్ఎస్‌కార్మిక విభాగం) నాయకులు అన్నారు. మంగళవారం ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మాటూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో డీడబ్ల్యూవో కార్యాలయంలో సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పారిజాతం, సుశీల, లక్ష్మి, పద్మ, అలివేలు పాల్గొన్నారు.

రామాయణంలోని వేషధారణల్లో క్రియేటివ్ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 5 : నగరంలోని క్రియోటివ్ హైస్కూల్‌లో మంగళవారం ఆరంజ్ కలర్‌డే వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు రామాయణంలోని పాత్రధారులు రాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయుడు వేషాధారణలతో అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కమలాకర్ బిజ్జాల, డైరెక్టర్ కౌషిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామాయణంలోని పాత్రధారులతో కరస్పాండెంట్

శివరాత్రి జాతర్లకు పకడ్బందీ ఏర్పాట్లు
కలెక్టర్ వీపీ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మార్చి 5 : జిల్లాలో శివరాత్రి జాతర్లకు వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా తీర్థాల, స్నానాల లక్ష్మీపురం వంటి పెద్దజాతర్ల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. మంగళవారం తీర్థాల సంగమేశ్వరస్వామి ఆలయం, స్నానాల లక్ష్మీపురం జాతర్ల ఏర్పాట్లపై దేవాదాయ, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ, ఆర్టీసీ, మత్స్య, ఫైర్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 8 నుంచి జరిగే తీర్థాల, స్నానాల లక్ష్మీపురం జాతరలో దర్శనం క్యూలైన్లు, లైటింగ్, పారిశుధ్య చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ శివారులో పార్కింగ్, మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగునీరు అందించాలన్నారు. స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్‌సింగ్, యువరాజ్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఖమ్మం ఆర్డీవో జి.గణేశ్, విద్యుత్‌శాఖ ఎస్ఈ సురేందర్, సీఈవో జడ్పీ వినోద్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, మత్స్యశాఖ ఏడీ ఆంజనేయస్వామి, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ సులోచన, ఖమ్మంరూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న 'పూనమ్'

పోలీస్ జాగిలంను అభినందిస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మార్చి 5 : నేర దర్యాప్తు సమయంలో పోలీసు జాగిలాల సేవలు ఎంతో కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో పేలుడు పదార్థాలను కనుగొనడంలో హాండ్లర్ కానిస్టేబుల్ ఎస్‌కే పాషా ప్రత్యేక శిక్షణలో 8నెలలపాటు కఠోర శిక్షణ పూర్తి చేసుకొని మంగళవారం జిల్లాకు చేరుకున్న కొకర్ స్పానియల్ జాతికి చెందిన 10నెలల పూనమ్ అనే జాగిలాన్ని పోలీస్ కమిషనర్ అభినందించారు. పోలీసు జాగిలాలు సంక్లిష్టమైన కేసుల పరిశోధన, చేధనలో అత్యంత కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

రాంనారాయణను పరామర్శించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, మార్చి 5: టీయూడబ్ల్యూజె(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాంనారాయణను రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం రాపర్తి నగరంలోని రాంనారాయణ ఇంటికెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన అడిగి పొంగులేటి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయబాబు, బొర్ర రాజశేఖర్, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు పాల్గొన్నారు

రాంనారాయణ, రంగారావును పరామర్శించిన మేయర్ దంపతులు

నగరంలోని రాపర్తినగర్‌లో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్న టీయూడబ్ల్యూజె(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాంనారాయణ, అనారోగ్యంతో బాధపడుతున్న మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్ట రంగారావును మంగళవారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు, రామబ్రహ్మం దంపతులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

బీజేపీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను తిప్పికొట్టేందుకే మూడు విప్లవ పార్టీల ఐక్యత
సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ బహిరంగ సభల కార్యదర్శి పోటు రంగారావు

ఖమ్మం, మార్చి 5: బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత రాజకీయాలు, ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టేందుకే సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎంఎల్), సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ అనే విప్లవ పార్టీలు ఒక్కటై సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్‌గా ఏర్పడ్డాయని ఆ పార్టీ బహిరంగ సభల కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం ఆ పార్టీ నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ పాలనలో జర్నలిస్టులు, ఉద్యమకారులు హింసను ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ అగ్రనేత సంజయ్ సింఘ్వి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్ట్ రాజకీయాలను తిప్పికొట్టేందుకు కమ్యూనిస్టు పార్టీలు, విప్లవ శక్తులన్నీ ఏకమై అఖిల భారత కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడాల్సి ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ అనే సంస్థ బీజేపీ ద్వారా ఫాసిజాన్ని మళ్లీ తీసుకొస్తున్నదని, కమ్యూనిస్టు శక్తులంతా ఒక్కటై ఆర్ఎస్ఎస్ ఆగడాలను ఎదుర్కొవాలన్నారు. దేశాన్ని పూర్తి హిందూ రాజ్యంగా మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం ఫక్తు మత రాజకీయాలు చేస్తున్నదన్నారు. సమావేశంలో కేజీ రామచందర్, కె.రమ, దినేష్ గోహైన్, ధ్రువ, రిపిన్య, ప్రదీప్ సింగ్ ఠాగూర్, కెచ్చెల రంగయ్య, దేవబ్రత శర్మ, ఉమాకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బోనకల్లు, మార్చి 5: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర సీఐ డీ మధు హెచ్చరించారు. బుధవారం బోనకల్లు పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు శాంతిభద్రతల దృష్ట్యా స్థానిక పోలీసులకు సహకరించాలన్నారు. బెట్టింగ్, పేకాట, అక్రమ ఇసుక, మట్టి తోలకాలపై నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై కే మధుబాబు, ఏఎస్సై బాలస్వామి, హెడ్‌కానిస్టేబుల్ ఆనంద్ పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

కొణిజర్ల, మార్చి 5: రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యలను పరిష్కారం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని సింగరాయపాలెంలో రైతుసంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణి సమస్యల పరిష్కారం కోసం సమగ్ర విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. చింతనిప్పు చలపతిరావు, దొడ్డపునేని కృష్ణార్జునరావు, మిద్దె రామారావు, రాచబంటి రామయ్య, అనుమోలు వెంకటేశ్వరరావు, ఖాసీంబేగ్, ఎస్‌కే.అప్జల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

వైరారూరల్, మార్చి 5: మండలంలో 11 కేవీ లక్ష్మీపురం ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా బుధవారం స్నానాల లక్ష్మీపురం, ముసలిమడుగు, కొండకొడిమ, ఖానాపురం గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని వైరా విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

ల్యాప్‌టాప్, కుట్టుమిషన్ అందజేత

వైరాటౌన్, మార్చి 5: వీడీజీ 2 నంబూరు మధు పుట్టినరోజు సందర్భంగా బీటెక్ విద్యార్థిని ఉమాదుర్గకు రూ.40వేలు విలువ చేసే ల్యాప్‌టాప్, నిరుపేద మహిళ గజ్జల సావిత్రికి కుట్టుమిషన్ అందజేశారు. సీహెచ్.వి.శివప్రసాద్, మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు, యు.శ్యామ్‌బాబు, ప్రభాకర్, వెంకటయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగునికి రూ.25వేల ఆర్థిక సాయం

వైరాటౌన్, మార్చి 5: బస్వాపురానికి చెందిన కురువెళ్ల మీనా–హరికృష్ణ దంపతుల కుమారుడు సాయి ఫణీంద్ర మానసిక దివ్యాంగుడు కావడంతో ఆ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.25వేలు అందజేశారు.

మెప్మా ఆర్పీలకు జీతాలు అందజేత

వైరాటౌన్, మార్చి 5: మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆర్పీల రివ్యూ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెప్మాలో జరిగే పలు కార్యక్రమాల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌పీలకు పెండింగ్‌లో ఉన్న 7 నెలల జీతాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ వారికి అందజేశారు. కార్యక్రమంలో టీఎంసీ బి.వెంకటేశ్వర్లు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు

కారేపల్లి, మార్చి 5: మండలంలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ గిరిజన బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలను స్పోర్ట్స్ కన్వీనర్ బి.నామానాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపికైన విద్యార్థులను హైదరాబాద్‌లోని వాటర్‌స్పోర్ట్స్ అకాడమీకి పంపిస్తామని, బాలురను కిన్నె